Reg. No. 1118. 36024 విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 28-3-1944 No 300

ప్రుత్ నది సమీపాన రష్యను సేనలు

బాల్టిపతనం: జర్మనులు క్రిమియాఖాళీచేసిరా?

మాస్కో, మార్చి 26: రష్యాసేనలు 110 మైళ్ల ముఖమున నీస్టరు నదిదాటి, బాల్టియను ప్రధాన రైల్వేజంక్షనును స్వాధీనపరచుకొని 50 మైళ్ల ముఖమున ముందుకు నడచుచు రుమేనియా సరిహద్దు యందున్న ప్రుత్ నది సమీపించుచున్నవని ఒకప్రకటన గావింపబడ్డది.

విరామంలేకుండ మార్షలు కొనీవుసేనలు సాగించుచున్న పురోగమన ఫలితంగ ప్రుత్ నది ప్రాంతాన జర్మనులు ఏర్పరచుకొనిన రక్షణలు శిథిలమైపోవుచున్నవి. బాల్టిజాతి రైలుమార్గమునుండి 50 మైళ్ల ముఖమున ఈ సేనలు ముందుకు నడచుచు నదికి 10 మైళ్ల దూరమునున్నవి. కడచిన 24 గంటలలో బాల్టినుండి జారికిపోవు రైలుమార్గం ఛేదింపబడినది. బెసరేబియాలో బాల్టినగరం ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రము. ఈ నగరం రష్యనుల వశమగుటవల్ల, ఒడెస్సాప్రాంతమును బగ్ నది దిగువభాగము నందుయున్న జర్మనసేనలు పశ్చిమవైపునను తప్పించుకొని పోవుమార్గము నిరోధింపబడినది జర్మనుసేనలు ఈ నగరం ఖాళీచేసినట్లు జర్మను సైనికకేంద్రపు ప్రకటనలో తెలుపబడినది.

250 దినముల యుద్ధపు ఫలితం

రష్యనులు దాడిని ప్రారంభించినేటికి సమంగ 250 దినము లైనది. మార్షలు కొనీవుసేనలు నీస్టరు నదిదాటి వారముదినములు మాత్రమే యైనది. 1941 వ సంవత్సరంలో హిట్లరు రష్యాపై దండయాత్రను ఏ ప్రదేశమున ప్రారంభించెనో ఆ ప్రదేశానికి రష్యా సేనలు చేరుకొనినవి. రష్యాసేనలు రుమేనియా సరిహద్దులు చేరినందులకు 324 ఫిరంగి గుండ్లు ప్రేల్చవలెనని మార్షలు స్టాలిను గారు ఉత్తరువు ప్రకటించిరి. ఇంతకుపూర్వం లెనినగ్రాడ్ నగరపు ముట్టడి అంతమొందినప్పుడు ఇన్ని ఫిరంగిగుండ్లు ప్రేల్చబడెను.

మార్షలు జుకోవుసేనలు

మార్షలు జుకోవుసేనలు ఒకదినంలో 35 మైళ్లు ముందుకు నడచి కామెనెట్సు పొడలస్కీలోనికి చొచ్చుకొని వచ్చినవనియు నగరవీధులలో పోరాటం జరుగుచున్నదనియు ఒక ప్రకటన గావింపబడినది. ప్రాస్కురావు పొలస్కీమధ్యయున్న జర్మను సేనలు తమ యుద్ధసామగ్రిని ఎచ్చటవచ్చుట వదలివైచి పారిపోవుచున్నారు. రష్యాసేనల విజయయుతఫలితంగ జర్మను సేనలలో ఛిద్రత్వం వ్యాపించుచున్నదనియు రూటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

జర్మనులు క్రిమియా ఖాళీచేసిరా?

ఇస్తాంబుల్, మార్చి 26:

కడచినవారంలో క్రిమియను ఖాళీచేయుటకు జర్మనులు ప్రారంభించిరని ఇచ్చటికి నిశ్చయింపతగిన వార్తలు వచ్చినవి. గురువారం రాత్రి నల్లసముద్రంలో రుమేనియా సేనలతోనిండిన ఒక నావను రష్యనుబ్ మరైనులు ఎదిరించి ముంచివైచినవని తెలియుచున్నది.

కాసినో పోరాటపు ఉధృతం మందగించెను

ఆంజియో రంగంలో ఫిరంగికాల్పులు

లండను, మార్చి 26:

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇటలీనుండి యిట్లు వార్తలు పంపెను.

కాసినో పోరాటంయొక్క ఉధృతం యీదినం మందగించెను. అక్కడనుండి వందమైళ్ల యుద్ధరంగము పొడుగునను, ఆంజియో సముద్రముఖమునను ఉభయపక్షముల ఫిరంగులకాల్పులు, పహరాచర్యలు సాగెను.

మిత్రసేనలు కాసినోపై తాకిడిని ప్రారంభించి నిన్నటికి 10 వ రోజు. ఈరోజున కూడా ఆ పట్టణం ఉత్తర దక్షిణ భాగముల మీద ఫిరంగికాల్పుల ఉధృతం తగ్గలేదు ఫిరంగులెక్కడఉన్నవో తెలుపుకొనివాటిని ధ్వంసం చేయుటానికి ఉభయ పక్షములవారి విమానాలు యత్నించుచుండినవి. చాలా వరకు శిథిలమైపోయిన ఆ పట్టణములో పోరాటంయొక్క వడి కొంత మందగించినట్లు అధికారులు విపరించారు. కాసినోలో జర్మనుల బలమైన రక్షణ స్థలమను కొంటె సెంటలు హోటలునుండి రెండుటాంకులు బయటికి బయల్దేరి పొగతెరచాటుగా మిత్రసేనలపై దెబ్బతీయుటకు యత్నించెను కాని మనఫిరంగులు వాటిని వెనుకకు తరుమగొట్టెను.

బాలెన్సు పాలెసు ప్రాంతములో శుక్రవారంరాత్రి జర్మనుల సంచలన మెక్కువగ నుండెను. వారు రైల్వేస్టేషనుల వశపరుచుకొని యుండిన పంచమదళ సైనికులను తీవ్రంగా ఫిరంగిదెబ్బలకు గురిచేసిరి.

ఆంజియోరంగంలో జర్మనుల స్వల్ప దాడులు తిరుగగొట్టబడెను. బ్రిటిషు డిస్ట్రాయరు ఆంజియో సముద్ర ముఖములోని జర్మను స్థావరాలమీద దెబ్బతీసినందున శుక్రవారంరాత్రి జర్మను ఫిరంగులు తీవ్రంగా ప్రేల్చబడుచుండెను. మరొక బ్రిటిషు డిస్ట్రాయరు ఒక శత్రు యీబోటును ముంచికొందరు ఖైదీలను పట్టుకొనెను.

(రాయిటరు.)

శత్రుస్థావరాలపై విమానదాడులు

లండన్, మార్చి 26:

విమానశాఖమంత్రిత్వ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

బ్రిటిషువిమానాలు నిన్నరాత్రి ఉత్తర ఫ్రాన్సులో ఆల్నూయీ, లియాన్సు ప్రాంతాలలోని శత్రులక్ష్యాలను బాంబు చేసెను. ఇతరవిమానాలు బర్లిను, పశ్చిమ జర్మనివీధికి దాడివెడలెను. శత్రు బలములలో మందుగనులనుకూడా నాటెను. ఒక మిత్రవిమానం తప్పిపోయెను.

మార్చి 22, 24 తేదీని మిత్రవిమానాలు గావించినదాడి మూలమున ఫ్రాంకుఫోర్టు వ్యాపారస్థలము చాలావరకు నాశనమైనదని తెలియవచ్చెను. రాయిటర్.

ఖండాంతరాలలో 50 లక్షల అమెరికాసేన

వాషింగ్టన్, మార్చి 24.

అమెరికా సైన్యం ఖండాంతరాలలో జులై మొదటితేదీకి 50 లక్షలసనని ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ప్రకటించెను.

అంతిమ విజయంలో చర్చిల్ నమ్మకం

హిందూమహాసముద్రంలో బ్రిటిష్ నౌకాబలాధిక్యత

వివిధరంగాలలో యుద్ధపరిస్థితులు: బ్రిటిష్ ప్రధాని సమీక్ష

బ్రిటిషు ప్రధాని వివిధరంగములలోని యుద్ధపరిస్థితుల సమీక్ష జేయుచూ, యూబోట్ల ప్రమాదాన్ని మిత్రరాజ్యాలు బాట కలిగినవనీ, హూణులైన దురాక్రమణదారుల ఆక్రమిత రాజ్యాలను వదలి వెళ్లడమే గాక, జర్మనుసేనల గుండెలు ఝల్లుమనేటట్లు రష్యనులు దెబ్బ తీసినారనీ, గత ఆదివారం జేసిన బ్రాడుకాస్టు ప్రసంగంలో వివరించారు.

ఇటలీయుద్ధాన్ని గురించి మాట్లాడుతూ 66 శత్రు డివిజనులను మిత్రబలములు తుడిచివేసినవని మరి 25 డివిజనులకు పని కల్పించినవనీ చెప్పారు.

"ఇంతవరకు మనం అనుకున్నంతవరకే శీఘ్రతరంగానే పసిఫిక్ రంగంలో యుద్ధకాండ సాగిపోవచ్చును. యుద్ధగతి గురించి ఇంతవరకూ శుభవార్తలే తెలియవచ్చినవి అంచేత మిత్రమండలి నిరంతరాయంగా కట్టుదిట్టంగా గమ్యస్థానం చేర్చవున్న దనవచ్చును." అని చర్చిల్‌గారు అంతిమ విజయంలో తమకుగల నమ్మకాన్ని స్పష్టం చేసినారు.

పాలస్తీనాలో విధ్వంసక చర్యలు

జెరుసలెం, మార్చి 26:—

పాలస్తీనాలో పోలీస్ ఆఫీసర్లను ఖూనీ చేసి, బ్రిటిషుప్రభుత్వ కార్యాలయాలను విధ్వంసంచేసిన వారి చర్యలు యూదుల శత్రుపక్షానికి సహాయగూతమని యూదువార్తాసంస్థ ప్రకటించింది.



లండన్, మార్చి 26:—

జర్మనీ పతనానికి జపాను పతనానికి మధ్య తను ఒకసంవత్సరం క్రితం భావించినంత కాలం పట్టదని తనకిపుడు తోస్తున్నదని నేడు చర్చిల్ బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో చెప్పెను. 12 మాసాలైన తర్వాత ఇంగ్లండు నుండి ఖండాంతరాలకు బ్రిటిష్ ప్రధాని బ్రాడ్‌కాస్టు చేయడం ఇదే ప్రథమం.

యుద్ధగతిని గూర్చి చర్చిల్ ఇట్లనెను: "ఇదివరకు మనం అనుకున్నంత కంటె శీఘ్రతరంగానే పసిఫిక్ రంగంలో యుద్ధకాండ సాగిపోవచ్చును. దుర్వార్తలకంటె అత్యధికంగా మనకు యుద్ధగతి విషయమై ఇంతవరకు శుభవార్తలే తెలియవస్తున్నవి. అందుచేత మిత్రమండలి నిరంతరాయంగా, వడివడిగా, కట్టుదిట్టంగా గమ్యస్థానం చేరుచున్నదని అనవచ్చును.

"విజయం తథ్యం. అదిమాత్రం భాయం. అంతేకాక బ్రిటిష్ మిత్రరాజ్యముల ఏకత్వ తత్పరత కార్యసాధనకై అందరూ ప్రానాన ఏకదీక్ష విజయప్రాప్తిని సత్వరంగా చేకూర్చగలవు-

ముసోలినీ అవస్థ

"హిట్లర్‌తో చేసినందుకు ముసోలినికి చేటుకూడింది. అల్లుణ్ణి కాల్పించవలసి వచ్చింది. తను ప్రేమవర్షం కురిపిస్తూవచ్చిన ఇటలీ ప్రజలపై పగసాధించడానికి జర్మనులకు సహాయపడవలసివచ్చింది.

"ఆంకియోలో దక్షిణాన, మనకు గెల్వవచ్చే విషయం నేను శంకించను. రోమ్ నగరాన్ని శత్రు బారినుండి రక్షిస్తాము. 66 ఇటలీ సైనిక డివిజన్లను ఇంతవరకు మిత్రబలములు తుడిచివేసినవి. మరి 25 డివిజన్లకు పని కల్పించినవి. జర్మను విమానబలానికి సైతం పని కల్పించినవి.

హంగరీలో చికాకు

"ప్రాచ్య మధ్యధరా రంగంలో మిత్రబలములకు కలిగిన ప్రాతికూల్యంకంటె ఎక్కువ ప్రతిబంధకాలు శత్రువుకు హంగరీ, రుమేనియా బల్గేరియాలలో ప్రజల భీతిల్లకలుగుచున్నవి. దీనికితోడు గ్రీకు గెరిల్లాదళములు, మార్షల్ టిటో (యూగోస్లావియా) బృందముల వీరసైనిక కార్యములవల్ల శత్రువుకు అమిత సంకటంగా వున్నది.

రష్యనుల బలిమి

"ఒక్క సంవత్సరంలో రష్యాసేనలు 900 మైళ్లు స్టాలిన్‌గ్రాడ్ నుండి డ్నీస్టర్ నదివరకు రావడంతోటే హిట్లర్ వినాశానికి ఇంతకన్న ప్రబల కారణమేమి కావలెను? రష్యనుల అగ్రదళములు నేడు ప్రుడ్ నదీ అభిముఖమై వున్నవి. హూణులైన దురా

2 వ పేజీ చూడుడు

కాంగ్రెసు గ్రంథాలయం

అజ్జర్న మెంటు తీర్మానాన్ని అధ్యక్షులు త్రోసివేశారు

న్యూఢిల్లీ, మార్చి 27:—

భారత దేశానికి ప్రాణప్రదమైన కాంగ్రెసు మహాసభవారి గ్రంథాలయాన్ని చెదలు తినివెయ్యకుండా ప్రభుత్వంవారు రక్షింపలేక పోయినారని శ్రీ కె. ఎస్. గుప్తాగారు కేంద్ర శాసనసభలో ప్రతిపాదించిన అజ్జర్నమెంటును అధ్యక్షులు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినదనే కారణాన త్రోసివేశారు.

సౌమ్రా ప్రాంతంలో తీవ్రసంఘర్షణలు

అరకాన్ రంగంలో మిత్రపురోగమనం

న్యూఢిల్లీ, మార్చి 27:

సౌమ్రా కొండల ప్రాంతాన పురోగమనం సాగిస్తున్న జపాను సేనలు కొహిమవైపునకు నడచుచున్నవనియు, ఇక్రులు ప్రాంతాన ఉభయసేనలకు తీవ్రమగు పోరాటం జరిగి శత్రువులకు అధికమగు నష్టం కలిగినదనియు నేటిదినం ఆగ్నేయ ఆసియా సైనికకేంద్రమునుండి వెలువడిన అధికారప్రకటన తెలుపుచున్నది.

ఈ ప్రాంతాన ముందుకు నడుచుచున్న శత్రుసేనల చర్యలవిషయమై ప్రత్యేకముగ పేర్కొనతగిన అంశములేమి లేవు.

చిన్ కొండల ప్రాంతం

ఇంఫాల్ టిడింరోడులో జపానువారు కొద్దిగ టాంకీలను కూడ ఉపయోగించుచున్నారు. 25 వ తేదిన జరిగిన యుద్ధంలో కొన్ని శత్రువుల టాంకీలు ధ్వంసము చేయబడెను. ఈ ప్రాంతంలో మిత్రసేనలు తీవ్రముగ యుద్ధం జరిగినపిమ్మట ఒకకొండ ప్రదేశాన్ని స్వాధీన పరచుకొనిరనియు రోడు ఒక స్థానమునుండి శత్రు సేనలను వెనకకు తరిమి వైచిరనియు ప్రకటింప బడినది ఈ రోడు ప్రాంతాన ఉత్తరపు వైపునకు పురోగమనం సాగిస్తు శత్రుసేనలకు మిత్రసేనలకు ఘర్షణ జరుగుచున్నదిగాని తీవ్రముగ పోరాటం ఎచ్చట సంభవించలేదు.

అరకానురంగంలో ఒకకొండ ప్రదేశం మిత్రసేనల స్వాధీనమైనది.

మాయుపర్వత ప్రాంతాన బలమైనసేనలతో శత్రువులు ఒకమిత్ర కేంద్రము నెదరించినవనియు కాని అత్యధికనష్టంతో ఆసేనలు తరుమగొట్టబడినవనియు ప్రకటింపబడినది.

మొగౌంగు లోయలో పాడుజపును ఆక్రమించుకొనిన చైనాసేనలు కాస్గ్లాకానదిని దాటి ఒకగ్రామాన్ని స్వాధీనపరచుకొనినవి.

విమానదాడులు

26 వ తేదిన పగటివేళ మిత్రవిమానాలు ఇంఫాలు టిడ్డింరోడు నందలి శత్రుస్థావరము

2-వ పేజీచూడుడు

స్వామిద్రోహం!

తాష్కెంటు, మార్చి 26:

తాను పెంచిన నాగు తన్నే కఱచి ఒక పాములవాడు చచ్చేంత పర్యంతం అయింది.

నాలుగురోజులనాడు కోర్టు కాంపౌండులో పాములవాడు నాగును ఆడిస్తూవుండగా, నాగు ముందుకు పడగవేసి చేతిమీద పాములవానిని గట్టిగా కాటు వేసింది.

పాములవాడు నాగును వెంటనే బుట్టలో వేసేసి, చేతికాటుకు చికిత్సచేసుకొనే యత్నం చేసెను గాని ఇంతలో అతడు స్పృహతప్పిపడిపోయెను. అంతట అతడిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. అర్ధరాత్రి వేళకు అతడికి తెలివివచ్చింది.

చేతికాటు బాధతగ్గి పాములవాడు తిరిగి ఆరోగ్యం కోలుకుంటున్నాడు.

ఆకిన్‌లెక్

లండన్, మార్చి 27:

జనరల్ ఆకిన్‌లెక్ (ప్రస్తుతం భారత సర్వసైన్యాధిపతి) మధ్యప్రాచ్య చర్యల సమీక్షలో బహుశా 'అతడు ఆసందర్భంలో సేనానిగా వుండగల ఉత్తమోత్తమమను అర్హతలేనివాడేమో!'

అని మిలిటరీ రికార్డులో ఒక మాట వ్రాసివున్నది. దానికి సమాధానంగా ఆకిన్‌లెక్ ఈవిధంగా చెప్పగలడని 'డెయిలీ ఎక్స్‌ప్రెస్'లో రిచర్డ్సు వ్రాస్తున్నాడు:

"టోబ్రుక్ యెప్పుడు పడిపోయిందో, యిక అప్పుడు ఆత్మసైన్యాన్ని భద్రంగా పోరాటానికి ఏనాడైనా సంసిద్ధంగా వుండేటట్లు కాపాడుకోవడమే నాకర్తవ్యంగా నేను పరిగణించాను. అవసరమైతే ఈజిప్టులోనుంచి మరలిపోదును. కాని అప్పుడు నేను ముందుగా ఎల్ అలామీన్‌లో నిర్మించిన సంరక్షణశ్రేణిని దాటిపోవలసిన అవసరం లేకపోయింది"

మిత్రవిమానదాడులవలన తీవ్రనష్టాలు

జర్మనీ ప్రజల మనఃస్థయిర్యము చెడగొట్టుచున్నవి

స్టాక్‌హోమ్, మార్చి 27:

జర్మనీనుండి స్వీడెనుకు గతవారంవచ్చిన ఒకప్రయాణికుడు తాను యిటీవల నూర్నెయి ఫ్రాంకుఫోర్టు పట్టణాలను, దర్శించినట్లును, అవి విమానదాడుల మూలమున చాలావరకు పూర్తిగా ధ్వంసమై యున్నట్లును చెప్పెను. మిత్రవిమానదాడులు జర్మనీ ప్రజల మనస్థయిర్యమును చలింపకుండునట్లును తిరుగుబాట్లు జరుగకుండునట్లును చూచుటకు అధికారులు తెసచర్యలుతీసుకొంటున్నారని అతడు పలికెను. తిరుగుబాటు జరిగేట్టయితే అది సైనికులలో లేదా నావికులలో చేయవలెను. సివిలియను ప్రజలకు ఆయుధాలను ఉంచుటానికి అధికారంలేనందున వారు తిరుగుబాటు చేయలేరు. బాంబులకు గురియగుచున్న పట్టణాలన్నీ పూర్తిగా ఖాళీఅయియున్నవి. బర్లినులో చాలా తక్కువమంది పిల్లలున్నారు. అక్కడి పాఠశాలలన్నీ వేరేస్థలాలకు మార్చబడినవి.

కుర్రెల్సు ద్వీపావళిపై బాంబులు

వాషింగటన్, మార్చి 26:

జపాను పెరటిదానిని రక్షించే కురెల్సు ద్వీపావళిలోని పరముషిరో, ఒన్నెకొటాన్, షిముషూ దీవులను అమెరికను విమానాలు బాంబుచేసెను. తూర్పు కారొలైన్ దీవులలో పొనాపెదీవిపై కూడా మిత్రవిమానాలు దెబ్బతీసినవి. ఆ అడ్డీరలు చెప్పరు నిమిత్తు కార్యాలయం ప్రకటన ఇచ్చుచున్నది. రాయిటరు

నాజీ గవర్నరు రాక

జూరిచ్, మార్చి 26:

హాలెండు నాజీ గవర్నరు డా॥ సీస్ ఇంక్వార్టుగారు కొత్త హంగరీ ప్రభుత్వమునకు సహాయపడుటకై బుడాపెస్టుకువచ్చారనే సమాచారం సోవియటు వార్తా సంఘం దెలుపుచున్నది. రాయిటరు

డిటిన్యూల విడుదల

మదరాసు, మార్చి 27:—

పట్లమన్నాటి దామోదర రావుగారు, డా॥ పి. తిరుమలరావు, మరి ఆర్గురును, డిటెన్యూలు తెంజావూరు జైలునుండి బేషరతుగా సంవత్సరాదినాడు విడుదల చేయబడిరి.

ఒరిస్సాకు ప్రత్యేకహైకోర్టు యుండాలని సిఫార్సుచేస్తూ ఒరిస్సా హైకోర్టుకమిటీ తయారుచేసిన నివేదికను ఒరిస్సా అసెంబ్లీ యీదినం ఆమోదించెను. (అ. ప్రె)

అధికారం ప్రజాయత్తం కావాలి

భారత ప్రతిష్ఠంభన పరిష్కారానికి బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల సూచన

లండన్, మార్చి 24:—

ప్రతిష్టంభనా పరిష్కారానికి పార్లమెంటు సభ్యులు కొందరు ఒక విధానాన్ని తయారుచేశారు. వీరికి భారతదేశమన్నా, జాతీయవాదులన్నా అభిమానమూ వుంది. తమవారిలో పలుకుబడివుంది. వారూ వీరూ అడపా తడపా గావించిన సూచనలను గుదిగుచ్చి అందరికీ అనుగుణంగా వుండేట్లు చక్కగా అమర్చారు. అంతేగాని ఇందులో ప్రత్యేక విశేషంలేదు. అయితే యుద్ధపర్యంతమూ సమర్థతతో వ్యవహరించే ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పించటం-యుద్ధానంతరం స్వతంత్ర భారతప్రభుత్వానికి తగిన వాతావరణాన్ని సృష్టించటం వీరి ప్రధాన సంకల్పం. యుద్ధానంతర సమస్యలు తరువాత చర్చించవచ్చునని వదలివేసినా, ప్రధానవిషయాలలో గావింపబడిన పరిష్కారాలు అందరికీ ఆమోదకరంగా వుండటం తప్పనిసరి అని వారి ఆశయం.

ప్రజాప్రభుత్వస్వరూపాన్ని, అధికారాలను పొందేట్లుగా వైస్రాయి కార్యవర్గాన్ని కేంద్రశాసన సభకూ పునర్నిర్మాణం

2 వ పేజీ చూడుడు

జర్మనీ ఆక్రమణ

లండన్, మార్చి 26:

బెర్లిన్ నగరాన్ని బ్రిటిష్, రష్యా, అమెరికాల సంయుక్తబలములు వశపరచుకోవలెనని టెహరాన్‌లో చర్చిల్, రూజ్‌వెల్టు, స్టాలినులు తీర్మానించుకొనినని సండే అబ్జర్వర్‌లో నేడు ప్రకటించిరి.

అంతేకాదు, రష్యా పశ్చిమ సరిహద్దు డానియూబ్‌వల్ల ఏర్పడు సమకోణ ప్రదేశంగానూ, బవేరియా, కాజనీ, ఫుట్టెంబెర్గు ప్రాంతాలు అమెరికను సేనల ఆక్రమణ క్రిందకు రావలసినట్లుకూడా ఆ సమావేశంలో తాత్కాలికంగా నిర్ణయమైనట్లు 'సండే అబ్జర్వర్' విలేఖరి తెలియజేస్తున్నాడు.

అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ సభ

న్యూఢిల్లీ, మార్చి 26:

కేంద్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీవారు శ్రీ భులాభాయి దేశాయిగారి అధ్యక్షతను నేడు సమావేశమై యీ క్రింది తీర్మానం గావించిరి.

కాంగ్రెసు విధానమును ప్రస్తుత పరిస్థితిని అనుసరించి కాంగ్రెసుపార్టీ సభ్యులు అసెంబ్లీకి హాజరుకావడమా కూడదా అనే విషయమును పార్టీ నాయకుడు శ్రీమతి సరోజినీ నాయుడుగారితో ఆలోచించి నిర్ణయించాలనియూ, ఆ నిర్ణయమునకు సభ్యులు బద్ధులై యుండవలెనియు తీర్మానింపబడెను.

విషాదమరణం

మధుర, మార్చి 26.

ఇద్దరు స్త్రీలు ఆయిదుగురు పిల్లలు మొత్తం 7 మంది సభ్యులు గల ఒకనాయుడు కుటుంబం యీదినం వారియిల్లు నిప్పంటుకొనుటవల్ల విషాదమరణమునకు పాలైనదనారు మంటలనుండి తప్పించుకోలేక దగ్ధమైపోయిరి. ఈ అగ్నిప్రమాదమునకు కారణం తెలియలేదు. (అ. ప్రె)

బళ్లారి జిల్లాలోవిత్తనాలకు రూ 500

బళ్లారి జిల్లాలో పేద రయితులకు విత్తనాలు కొనుటకు యిచ్చుటకు ప్రభుత్వంవారు అదనంగా రూ 500 భిక్షు మంజూరు చేసిరి.

S. S. S.

ఈ డబ్బు వ్యవహారము!

ఈ రోజుల్లో మిగిలిన డబ్బు దేవిధంగా పెట్టుబడిపెట్టితే లాభం కలుగుతుందన్నవిషయం ఆలోచించకొని ప్రజలకు చలి, దిమ్మెక్కిపోతున్నది. ఇటుగుబాడగువారికి బదులుయిస్తే తిరిగి వస్తుందో రాదో! బ్యాంకులో దిపాజిటు చేస్తే దానిమీద వచ్చేవడ్డీ కాలస్వల్పం - ఘనియుపుత్రా కొందామంటే చూరోజుల్లో దాని ఖరీదులు బ్రహ్మాండంగా పున్నవి. ఇప్పుడేం చేయాలి?

దానికి జవాబు నిజంగా సులభమైనదే

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనడంవల్ల, ప్రజలు లక్షపట్టి మిగిలిన డబ్బును చాంద్రంగాను, సురక్షితమైన పద్ధతిలోను పెట్టుబడిపెట్టినవారవుతారు. ఒక సదుద్దేశానికి పోషకుడిగా అదనంగా పేరుకూడుతుంది.

కాబట్టి మీరు కొనవలసినది

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు.

AAS S. S. S 22

ఇండియా గవర్నమెంటు

3% 1957 విక్టరీ ఋణము

ఈ ఋణ మొత్తమునకు మితములేదు.

1944 సం॥ ఏప్రిల్ 1 వ తేదినుండి, తిరిగి తెలియపరచువరకు చందాలు రొక్కం పూర్వముగా తీసికొనబడును.

జారీ చేయబడు వెల రు. 100/- లు. 1944 మార్చి 1 వ తేదీనుండి నడ్డిలెక్క కట్టబడును. కనుక 1944 సం॥ము ఏప్రిల్ 1 వ తేదీనుండి 8 వ తేదీవరకు నూటికి రు. 0-2-8 వంతున యున్నూ దరిమిలా ఒక్కొక వారమునకు 8 పైసలు వంతున హెచ్చింపుతోయున్నూ పత్రములు కొన్న తేదికి మొత్తము వడ్డీలోనుండి మినహాయింపబడును.

దరఖాస్తులు, బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ మద్రాసులలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలోను, యితర స్థలములలోని యింపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా బ్రాంచీలలోను, గవర్నమెంటు ట్రెజరీ లన్నిటిలోను తీసికొనబడును.

పూర్తివివరములకు దరఖాస్తు ఫారములకు పైన తెలిపిన యే ఆఫీసులకైనను, బ్రాంచీలకైనను, ట్రెజరీలకైనను వ్రాసికొనవచ్చును.

కూరగాయలు పండించండి

మార్చి ఏప్రిల్ మాసములలో
వేయదగిన ఇంగ్లీషు మరియు ఇండియన్ కూరగాయల విత్తనములు 20 ప్యాకెట్లు రు. 3-0-0.
ది రాయల్ సీడ్ కంపెనీ, అలమూరు, బెంగుళూరు.

ప్రకటన
రాజమండ్రి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషను లిమిటెడ్ కంపెనివారు కొన పెట్టవలసిన అమ్మి పెట్టవలసినయెడల వివరములకు శ్రీ దత్తా అండ్ కో రాజమండ్రి వారికి వేడ పోస్టేజిబిల్లు పంపుచూ వెంటనే దరఖాస్తు పెట్టుకోవలెను.

ఒంగోలు, అఖిలభారత
మండల పశు ప్రదర్శనములు
వస్తు ప్రదర్శనములు
ది 10-4-44 నుండి ది 14-4-44 వరకు
ప్రారంభకులు:
ఆనరబుల్ S. V. రామమూర్తిగారు
సి. ఐ. ఇ, ఐ. సి. యస్.,
గవర్నరుగారి అడ్వైజరు
స్టాల్సుపై వివరములకు త్వరపడుడు.
కార్యదర్శి
Tel "Cattle" Ongole.

తెండరు నోటీసు
తూర్పుగోదావరి జిల్లాబోర్డు తా॥
రోడ్డు పనులకు సంబంధించిన మెయింటెనెన్సు పనులకు 1944-45 సం॥మునకు సీల్డు టెండర్లు తూర్పుగోదావరి జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 10-4-1944 తేదీ సాయంకాలము 4 గంటలవరకు ఆఫీసువున్న రోజులలో పుచ్చుకొనబడును. సదరు టెండర్లు జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 11-4-1944 తేదీని పగలు 1 గంటకు తెరువబడును. సదరు టెండర్లకు సంబంధించిన యితర సంగతులు షరతులు వగైరా సదరు ఆఫీసువద్ద ఆఫీసు వుండే రోజులలో దొరకును.
తూ॥గో॥జి॥బోర్డు యింజనీరు ఆఫీసు
కాకినాడ
24-3-1944
కె. రామచంద్రరావు,
L.F. అసిస్టెంటుయింజనీర్
రామచంద్రాపురం, ఇన్‌ఛార్జి
ఆఫ్ డి॥బోర్డు యింజనీర్.

టీ రోజ్
వాడుక కనువైన
స్నానపు సబ్బు
స్నానానికి సమయమైనప్పుడు చిన్న పిల్లలు, నవ్వుతూ పిల్లికూనలాగా ఆడతుంటారు. కాని "టీరోజ్" సబ్బు చేతులో నుంచి జారిపోదు. తెలివిగాచేయబడినదాని ఆకారం తల్లి చేతిలో సరిగ్గా అమరును దానిపై వైపు, పుచ్చెత్తుభాగము రుద్దుటకు అనుకూలంగా నుండును.
"టీరోజ్" సబ్బు బిడ్డల మృదువైన చర్మానికి ప్రశస్తమైనది. అది రుద్దిన కొలదీ నురుసుపట్టి, మురికిని పూర్తిగా పారగొట్టును నేడే ఒక బిళ్ళ తెచ్చుకొనుడు.
అన్నిచోట్ల అమ్మబడును.
Bombay Soap Factory
ESTD 1904.
Office & Showroom —
105, Abdul Rehman St., BOMBAY

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డిజికో (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

పాలసుగంధితైలం
సదాచేహము, దేహపొడుపు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని అరికించుటలో వజ్రాయుధం
20 తులా డబ్బి రు. 1-12-0 వి. పి. రు 0-9-0
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచి —7, తిరుమొలిపిథి, జార్జిటౌన్, పెద్దపెట్టా ఎదురుగ

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ చవితి
1944 సం॥ మార్చి 28 మంగళవారం
మం॥ సూ 11-24 కృ రా 12-48 వర్జ్యం సు 12-59 ల 2-34 సు.
శు॥ పంచమి మార్చి 29 బుధవారం
బు॥ సూ ఉ 10-34 కృ రా 2-56 వర్జ్యం సు 4-59 ల 6-35 సు.



ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ చవితి
మంగళవారము

జపాను దాడి

ఆసాం బర్మా సరిహద్దుల్లోవుండే జపాను సైన్యాలు ఇండియా సరిహద్దుల్లోకి చొచ్చుక వచ్చి, మణిపూరు సంస్థానంలో ప్రవేశించాయన్నవార్త ప్రకటితమై ఐదురోజులైనప్పటికీ, ఇంతవరకీ యుద్ధపరిస్థితిని గురించి పూర్తి వివరాలింకా తెలియవలసే వున్నవి. ఇప్పటివరకు చేరిన వార్తలను బట్టి పెడ్డింపట్లానికి 17 మైళ్ళ ఉత్తరంగా యుద్ధం జరుగుతూనే వున్నదనీ, అక్కడ జపాను పురోగమనం అరికట్టబడిందనీ, మణిపూరు సంస్థానానికి ముఖ్యపట్టణమైన ఇంఫాలుకు దక్షిణ, ఆగ్నేయ దిశల్లో మిత్రపైన్యాలకు అనుకూల పరిస్థితి లేర్పడినప్పటికీ, ఈశాన్యదిక్కుగా సోమ్రూపర్వత ప్రాంతాలగుండా నెట్టుకవస్తున్న జపాను విజృంభణ మాత్రం కొంత ఆందోళనకు కారణమౌతున్నదనీ, అసోసియేటెడ్ ప్రెసు విలేఖరి పంపిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. వాలినంత అంగబలంతోనూ, అస్త్రబలంతోనూ, పురోగమిస్తున్నప్పుడు 200 మైళ్ల పొడవు గల విశాల రంగంలో ఎక్కడగానీ శత్రువును అడ్డుకు రానీకుండా నివారించడం అంత సులభమైన పనికాదు. అందులో నదులతోనూ, కొండలతోనూ, దుర్గమాలైన అరణ్యాలతోనూ నిండి నిర్మానుష్యమైన రణరంగంలో ఈ పని మరింత దుర్ఘటమని వేరే చెప్పనక్కరలేదు. శత్రువు చాలా ముందుకు చొచ్చుకొచ్చి మిత్రబలాలయొక్క రైలు మార్గాలను, నదులపై రాకపోకలను, ఆ సాంలో వుండే మిత్రసామాన్యాశ్రయాలను భేదించగలిగినప్పుడుగాని, అంతవరకు ఈజపాను సంరంభం ఉపద్రవకరమైంది కాదు. స్టేటుకౌన్సిలులో భారత సర్వసేనాధిపతి హెచ్చరించాడు. ఆత్మరక్షణ కుగాని, పైనించి సరఫరా లందజేయడానికి గాని చాలినంత విమానబలం లేకపోవటం చేత జపాను సైన్యాలు మిత్రబలాలను నిగ్రహించి మహారణ్యాలగుండా ఇంతదూరం వొచ్చుకరాలేవని కూడా జనరల్ ఆకిన్‌లెక్కగా రన్నారు. ఆకిన్‌లెక్కగారి ఆత్మవిశ్వాసాన్నీ, మిత్రబలాల నిరోధకశక్తినీ సందేహించవలసిన పనిలేదు. కాగా జపానువారిప్పుడు తలపెట్టిన దాడి యాత్ర నామమాత్రమే నని గానీ, రాజకీయంగా దప్ప మరొకవిధంగా దీనికే మంత్రప్రాముఖ్యం లేదని గానీ నిశ్చయించెయడానికి మాత్రం అవకాశం కనిపించడం. ఆరఖాన్‌రంగంలో తమ ప్రయత్నాలు విఫలమైనకొలది వారాలలోనే మధ్యరంగంలో మళ్లీ ఇంత బలంతో దాడి సన్నద్ధులౌటమే శత్రువు యొక్క అశక్తిని సమరపాటవానికి ప్రబల నిదర్శనం. అంతేగాక, జపానువారిట్టి దాడులను కొనసాగించవచ్చునని ముందుగా మిత్రులూహించకపోలేదు. ఈ దండయాత్రకలవని తలంపుగా ఆకస్మికంగా సంభవించినదని చెప్పనీలులేదు. జపాను యెత్తులు మనవారికి దురూహ్యం కాకపోవటం చేతనూ, వారికంటె మనవారికే విమానబలం అధికంగా వుండటం చేతనూ, ఇండియా బర్మా సరిహద్దుల్లో ఇలాంటి దండయాత్రకు అవకాశం లేకుండా శత్రుప్రయత్నాలను మొదట్లోనే గిల్లివేసి వుండవచ్చు. శత్రువు యొక్క బలాన్నిగానీ, ఉపాయశక్తిని గానీ మనవారు చులకన చేయడమే ఇందుకు కారణమై యుండాలి. కారణమేమైనప్పటికీ, ప్రస్తుతం మాత్రం మిత్రబలాలు బహుజాగరూకతతో శత్రువుతో తలపడటానికి సంసిద్ధులుగా వున్నారని చెప్పవచ్చు.

ఈ సైనిక సంసిద్ధతకు తోడు ప్రభుత్వంవారు దేశంలో వుండే ప్రజల సహకారాన్ని కూడా కట్టుకోటం చాలా అవసరం. అస్సాం ప్రభుత్వంవారప్పుడే అనేక గ్రామాల్లో తమ రాష్ట్రంలోని రైలు, రోడ్డు మార్గాలను సంరక్షించేటందుకు గ్రామ ప్రజలతో ఆత్మరక్షక సంఘాలను ఏర్పాటు చేసినట్టు వింటున్నాము. జపానుయొక్క ఆట లేమాత్రం సాగిరాకుండా వుండాలంటే రష్యా, చైనా దేశాల్లో వలె ప్రజలు యావత్తూ శత్రు నిరోధానికి సాయపడాలి. అలాంటి రణోత్సాహం ప్రజల్లో కలిగేటందుకు ప్రభుత్వంవారు భారత ప్రజాశయాలను పృష్ఠిపరచి, దేశంలో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పటం అత్యావశ్యకం. అట్లాంటికు ఛార్టరును పునరాలోచించడం అవసరమని చర్చిల్ ప్రధాని ఈమధ్యనే అంగీకరించాడు. అట్లాంటికు ఛార్టరు సూత్రాలను భారతదేశానికి అన్వయింపచెయ్యటానికి చర్చిల్ మంత్రి ఈ అవకాశాన్ని వినియోగించుకొంటాడా!

అభినందనం

నర్ అల్లాడి కృష్ణస్వామిగారికి బరులు కొత్తగా అడ్వొకేటు జనరల్ పదవికి నియమించబడిన శ్రీ పాకాల వెంకటరాజమన్నారుగారు సుప్రసిద్ధ న్యాయవాదులుగాను, సాహిత్య, కళాప్రియులుగను ఆంధ్రులకు చిరపరిచితులు. తండ్రిగారు దివా॥ బహా॥ పి. వెంకటరమణరావుగారు మైసూరు సంస్థానంలో ప్రధాన న్యాయమూర్తి పదవిని చిరకాలం హస్తగతమొనర్చి, కుమారులు స్వరాష్ట్రంలో అడ్వొకేటు జనరలు పదవిని అలంకరించడం అభినందనంచదగిన విషయం. 13 వ యేటనే ఇట్టి ఉన్నతపదవికి వరించబడటం శ్రీ రాజమన్నారుగారి కుశాగ్రబుద్ధికీ, న్యాయశాస్త్ర ప్రావీణ్యతకూ నిదర్శనం. నిరాడంబరులూ, సుజనులూ, స్నేహపాత్రులునైన శ్రీ రాజమన్నారుగారు తండ్రిగారివలెనే ఇంకా ఉన్నతోన్నత పదవులందు, ఆంధ్రులకూ, ఆంధ్రదేశానికీ చిరప్రఖ్యాతులు గడించుదారని ఆశిస్తున్నాము.

బీహారు బడ్జెటు

2 కోట్లు 22 లక్షల మిగులు

పాట్నా, మార్చి 25:—
బీహారు ప్రభుత్వం యొక్క 1944-45 సం॥ బడ్జెటులో 2 కోట్ల 22 లక్షల రూపాయలు మిగులుదర్శనమని ఎంతబడుచున్నది. అ. ప్రె.

కలకత్తాలో చావులు

కలకత్తా, మార్చి 26:
నిన్న కలకత్తా ఆసుపత్రులలో 37 మంది అనాథులను రోగులు చేరిరి. 7 గురు చనిపోయిరి. 22 మంది వదిలివేయబడిరి.

ఉపాధ్యాయులు అతివాదులు

ఇండియానుగూర్చి లండనులో ఒక ప్రసంగం

లండన్, మార్చి 26.
విశ్వకళాపరిషద్విచారణ సంస్థలో ప్రసంగిస్తూ స్కాట్లండ్‌వాసి మాక్ గ్రెగార్ ఇట్లనెను.
"ఇండియాలో నేను చదువుకున్న సెకండరీస్కూల్‌లో అతివాదులను ఉపాధ్యాయులు తమ అభిప్రాయానుసరణంగా భారతదేశ చరిత్రను బోధించేవారు. విశ్వవిద్యాలయంలో నేను ప్రవేశించిన తర్వాతగాని నాకు భారతవ్యవహారముల నిజస్థితి తెలియలేదు."

చర్చిల్ ఉపన్యాసం

1 వ పేజీ తరువాయి

క్రమణదారులు ఆక్రమిత రాజ్యాలను వదలి పెట్టిపోవడమేగాక, జర్మనుసైన్యపు గుండెఘుల్లుమనేటట్లు రష్యనులు దెబ్బతీసిరి. నిజానికి, బాల్కన్ రాజ్యాలలో హిట్లర్ ఈనాడు జీకొనే అగ్నిపరీక్ష కర్మకాండకు నిజయోత్సాహంతో జరిగే రష్యను సేనల పురోగమనమే ముఖ్య కారణం.

యూ-బోట్ ప్రమాదం తప్పింది

"యుద్ధంలో మనలను ఎదుర్కొనేమహాప్రమాదం యూ-బోట్ల చర్యలు ఇప్పుడా ప్రమాదాన్ని మనం దాటగలిగినందుకు అందరం పరమానంద భరితులమై, సర్వేశ్వరునికి కృతజ్ఞతాపూర్వక నమస్కారములు చేయవలెను.
"1939 వ సంవత్సరములో సముద్రంలో సుంటుగనుల పీడవల్ల విపరీతంగా బాధపడినాము. కాని మిత్రరాజ్య విజ్ఞానుల నేర్పుచే, వేలకొలది మందుగని విధ్వంసక నౌకలు పడిపిన నావికుల కౌర్యదీక్షవల్ల ఆబాధా నివారణ జరిగింది. ఇంచుమించు మనం రాయుధులమైవున్న రోజులలో మనపై శత్రుదండయాత్ర ఈవిధంగా తప్పిపోయింది.
"భారత యుద్ధరంగంలో మన నాయకత్వాన్ని అమెరికనులు అంగీకరించినట్లే, పసిఫిక్‌రంగంలో అమెరికా నాయకత్వాన్ని మనం అంగీకరించాము. బ్రిటను జర్మనీ, ఇటలీలను ఎదరించడంలో నిమగ్నమై వున్నప్పుడు జపానువారిమండి ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశాలను రక్షించడంకుకు అమెరికాను సర్వదా మనం కృతజ్ఞులము. న్యూగినీలో యుద్ధగతి నిరంతరం అనుకూలంగావున్నది. మార్షల్ దీవులలో నౌకా, వైమానిక, మిలిటరీ శాఖల మూటి కలయిక అద్భుతంగావున్నది. అందుచేత ఒక సంవత్సరం క్రితం నే ననుకున్నదాని కంటె త్వరితరంగానే పసిఫిక్ రంగంలో యుద్ధం జరిగిపోవచ్చునని తోస్తున్నది. జపాను నౌకలు గట్టిదెబ్బలు తింటున్న సూచనలు కనుపిస్తున్నవి. ముఖ్యంగా శత్రు చమురు రవ్వలు నౌకలు దెబ్బ తిన్నట్లున్నది. జపాను పరిపాలక వర్గముల మాట్య మెంతటిదోగదా!

బర్మారంగంలో విజయపరంపర

"బర్మారంగంలో జరిగే ప్రతిపోరాటంలోనూ హతులైన, క్షతగాత్రులైన జపానీయుల సంఖ్య, నష్టపడిన మిత్రపైనికుల సంఖ్యకంటె మూడునాలుగు రెట్లు అధికం. అరణ్య సమరంలో జపాను సైనికులకంటె నేర్పుతో ఇప్పుడు వ్యక్తిగతంగా బ్రిటిష్ భారతీయసైనికులు పోరాడగలరు.
"అమెరికనులతో పోరాడక జపాను కాలం పశ్చిమాభిముఖమై వచ్చేపక్షంలో దానిని ఢీకొనడానికి హింమాలయాలలో ఆడ్మిరల్ సోమర్‌విల్ నాయకత్వాన అతిశక్తివంతమైన నౌకాబలమును వుంచితిమి.
"నాకేమీ తీరని కోరికలులేవు. పార్టీ ప్రచారంచేసే ఉద్దేశం నాకులేదు. కాని దేశానికి ముఖ్యమైన విద్య, ఆరోగ్యం, కార్మిక జీవితస్థితి పారకర్యం విషయమైన కారణములను ప్రభుత్వం సిద్ధంజేసింది. యుద్ధయత్నానికి భంగంలేకుండా ఏకజాతీయోద్యమానికి పార్టీతగాదాల మూలాన ఆటంకం కలిగే రీతిని ఆపని జరిగిపోయింది.
"ఈ పర్యాయం పార్లమెంటుకు ఎన్నికలు జరగక పూర్వమే యుద్ధానంతర పునర్నిర్మాణ చతుర్వర్ష ప్రణాళిక చాలభాగం అమలు జరుగుతూ వుండగలదు. ఇంచుమించు ప్రభుత్వాన్ని అభినందించడం పోనిచ్చి, ప్రభుత్వము పనికిమాలిన వారున్నారని చాలమంది జవాబ్దారీలు తమపై లేనివారు విమర్శించడం జరుగుతున్నది.
"నేను చేసినపని సర్వ సంపూర్ణమని నెప్పజాలను. యుద్ధం ఆకస్మికంగా ముగిస్తే చేయవలసిన పని చాల వుంటుంది. ఏమైనా సరే సైన్య సమీకరణను మానకోడానికి ఇది సమయంకాదు. యుద్ధంలో అతి మహత్వపర్య అవసరం కొనగల ముహూర్తం ఆసన్నమైనది.

బ్రిటన్ భయపడదు

"యుద్ధంలో శత్రువును మోసగించడానికని చాలనాగ్లు ఏమీలేనిదే అపాయం సంభవించు జరుగుతుంటుంది. మనబలములకు శిక్షణ సమకూడానికి అవకాశాలు కల్పన అవుతూ వుంటుంది. అంతేగాక మనపై అనేక నూతన విధానాల నవలంబించి శత్రువు దెబ్బ కొట్టగలడు. కాని బ్రిటన్ భయపడదు. ఎన్నడో ఈవరకు భయపడలేదు.

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

13

రాజమహేంద్రవరము, మార్చి 25:
శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. కె. అచ్యుత రామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలు కేసులో నిన్న ప్రాసిక్యూషన్ పక్షమున సెషనులు మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజయ్యగారు ముద్దాయిల ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిరి.
కల్పవర్తకులగు శ్రీ మాయినేని వెంకటసుబ్బయ్యగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 98 వ సాక్షిగా విచారించిరి. 1940 మేనెలలో తమ యింట్లో దొంగలుపడి పన్నీరు బుడ్డిని ఎత్తుకొనిపోయిరనియు, రాజమండ్రి సబ్ మేజస్ట్రేటుగారు ముద్దాయికి శిక్షవిధించి కేసుకు సంబంధించిన ఆస్తిని రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టుకు పంపిరనియు, ఇంతవరకు తమఆస్తి తమకు ముట్టలేదనియు సాక్షి చెప్పెను.
ప్రాసిక్యూషన్ పక్షమున 99 వ సాక్షిగా శ్రీ వల్లూరి వీరన్నగారిని విచారించిరి. రెండు సంవత్సరముల క్రిందట తాను యింటిలో పడి పదునాల్గు రూపాయల నగదును పట్టుకొని పోయిరనియు, ముద్దాయికి రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారు శిక్షవిధించిరనియు, ఇంతవరకు తమ ఆస్తి తమకు ముట్టలేదనియు సాక్షి చెప్పెను. ఆస్తుల రిజిస్టరులో సొమ్ము తీసికొన్నట్లు సంతకమున్నదని మాపించగా ఆ సంతకము తమది కాదని సాక్షి చెప్పెను. జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో యిచ్చిన వాజ్మూలము మీద చేసిన సంతకమును మాపించగా సంతకము తమదేనని సాక్షి చెప్పెను.
తాలుకా జవాను శ్రీ సయద్దు మీరాసాహేబును ప్రాసిక్యూషన్ పక్షమున 100 వ సాక్షిగా పరీక్షించిరి. రెండు సంవత్సరములు క్రిందట రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టులో తాను దరాయితుగా పని చేసితిమనియు, ఒకటవ ముద్దాయికి తాను సూరలను కొనుచుంటిమనియు, రెండవ ముద్దాయి కూరలకైన డబ్బును యిచ్చెడివారనియు, బోర్డుమెంబరుగారి ఎదుట తాను సాక్ష్యము యిచ్చితిమనియు, ఆ నాడు సాక్షులకైన ఖర్చులన్నిటిని రెండవముద్దాయి పెట్టుకొనెననియు సాక్షి చెప్పెను.
శ్రీ స్వామినాథనుగారి వకీలు క్రాసు పరీక్ష చేయగా రెండవ ముద్దాయి తమకు నవిశ్వేశ్వరములో కాఫీ యివ్వలేదనియు, తమకు చోడవరము బదిలీ అయినదనియు, చోడవరం డిప్యూటితహశీల్దారు గారికిని, వారిబంధువులకును తనవులు వచ్చేననియు, డిప్యూటి తహశీల్దారు గారిని బదిలీచేయ మధ్యాహ్నము 1-24 గంటలకు బదిలీ చేయమని, పై అధికారులకు బంట్రోతులు అర్జిని పంపిరనియు, బంట్రోతులను కొలనిర్గయము లేకుండా అధికారులు సస్పెండు చేసిరనియు, ప్రాసిక్యూషన్ సాక్షి డఫేదారు షేకుహుస్సేనును పొరపాటుపడి 10 రోజులు సస్పెండుచేసిరనియు సాక్షి చెప్పెను.
రెండవ ముద్దాయి క్రాసుపరీక్షచేయగా రెండవ ముద్దాయి సాక్షులతో కలసి ఫణిశేశ్వరము వెళ్లుచుండగా 10-15 సార్లు గూచితిమనియు, సబుకలక్టరుగారి బంటువాడు ఆఫీసు సామానుతో కమాను వద్దకు వాడనియు ఆఫీసు బంట్రోతులలో వకరు సబుకలక్టరుగారితో కారులో వెళ్లినాడనియు వంటవాని బస్సుచార్జి బంట్రోతు టి. ఏలో మంచి యిచ్చెనారనియు సాక్షి చెప్పెను.
ఇంతటితో ఆనాడు విచారణముగిసెను.
(స్వ. వి)

గుడివాడ తాలూకా రైతు మహాసభ

కౌ॥ పూర్ణమల్లికార్జునుడుగారి అధ్యక్షత వ్రసంగం

గుడివాడ, మార్చి 26:
పెదెంద్రలో నేడు శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడుగారి అధ్యక్షతను జరిగింది.
అంతర్జాతీయ, జాతీయ పరిస్థితుల సింహావలోకనం చేసినపిదప భారతీస్వాతంత్ర్య సంపాదనమే ప్రతిభారతీయుని విధ్యుక్త ధర్మమని, అందుకు న్యాయమైన, శాంతియుతమైన మార్గముల ననుసరించి పనిచేయవలయునని హెచ్చరించిరి. భారతదేశం బానిసదేశంగా వున్నంతకాలం రైతుసమస్యలు సంతృప్తికరంగా పరిష్కారం కావలవన్నారు. కాంగ్రెసు తీర్మానాల ననుసరించి, వివిధ పద్ధతులపర్యవేక్షతను సాధించాలని అట్టి వేక్షతద్వారా గాని స్వాతంత్ర్య సంపాదన సులభసాధ్యం కాదని అన్నారు.
రైతుల నౌరుర్కొను ప్రత్యేక సమస్యల గురించి ప్రస్తావించుచూ భూమి సలహాసాయాన్ని వృద్ధిచేయాలనీ, వ్యాపారపంటలక్రింద భూమి నిషిద్ధం చాలనీ, కొత్త మార్గాలను అన్వేషించి, అనుకరణ పద్ధతుల అవలంబించి పూర్తిలాభములను పొందాలనీ హెచ్చరించారు. భరల కంట్రోలువిధానాన్ని విమర్శించారు.
స్థానిక రైతుల అవసరాలను వివరించుతూ ముఖ్యంగా మురుగునీరు పోవుటకై వెంటనే సదుపాయాలు చేయాలన్నారు.

మదరాసు క్రొత్తఅడ్వకేటు జనరలు

పి. వి. రాజమన్నారుగారు నియమింపబడిరి

మదరాసు, మార్చి 27:
ఆంధ్రపత్రికలో లోగడ సూచించినట్లు శ్రీ పాలక వెంకట రాజమన్నారుగారు మదరాసు అడ్వకేటు, ప్రభుత్వంవారి అడ్వకేటు జనరలుగ గవర్నరుగారు నియమించిరి. వెలకు రూ 1500 కి టియినింగు ఫీసు అదనంగా కేసునుబట్టి ఫీసు ఒప్పంగబడును.
వీరు మైసూరు ప్రధానన్యాయమూర్తిగనున్న పి. వెంకటరమణరావునాయుడుగారి కుమారులు.

జీవిత విశేషాలు

శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు 1901 మే మాసములో రాజమహేంద్రవరములో జన్మించారు. మద్రాసు వైద్యకళాశాలలో విద్యనభ్యసించి ప్రథమ శ్రేణిలో వుత్తీర్ణులయ్యారు. 1924 సంవత్సరంలో మదరాసు హైకోర్టులో అడ్వొకేటుగ చేరారు. 20 సంవత్సరాలు ప్రాక్టీసు చేయుచున్నారు. ఇప్పుడు వీరివయస్సు 43 మాత్రమే. ఒక్క శ్రీనివాసయ్యంగారు మాత్రము 42 వ ఏటనే ఈ వుద్యోగంలో ప్రవేశించారు. ఇంత పిన్నవయస్సులో మరెవ్వరూ ఈ వుద్యోగాన్ని పొందలేదు.
వీరు తెలుగు సాహిత్యమన్నా కవిత్వమన్నా దేవికోసు కుంటారు. చక్కని గ్రాంథిక నాటకం రచించారు. మద్రాసులో జరిగిన నాట్యకళా పరిషత్తులోనూ, ఆంధ్ర మహాసభాసమావేశము లప్పుడును హెచ్చు వుత్సాహమును కనుపరచారు. ఖర్చు అనే తెలుగు మాసపత్రికను ప్రచురించారు. మంచి సౌజన్యం గలవారు. హైకోర్టులో రిజిస్ట్రారుగారు వీరి వుద్యోగానికి నియమించి బ్రహ్మాండమని తెలుపటంలోనే పెక్కుమంది సోదర న్యాయవాదులు వీరిని అభినందించారు. విరమించుచున్న అడ్వొకేట్ జనరల్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు వీరూ కరచాలనం చేసుకొని చాలాసేపు కలసి మాట్లాడారు.

అడయారు చేరువ అత్యాచారాలు

మిలిటరీవారు చేయలేదని తీర్పు

మదరాసు, మార్చి 27:—
అడయారు చేరువ తిరువాన్మియూరు గ్రామమునందు జనవరి 11, 12, 14, 15 తేదీల రాత్రులందు ఎవరో స్త్రీలపై అత్యాచారాలు చేసిరను ఫిర్యాదులగూర్చి విచారింప ప్రత్యేకంగా నియమింపబడిన కోర్టువారు (సివిలియనులు మిలిటరీవారు కలవి) పూర్తిగ విచారింపగ యిట్లు తెలిసెను.
ఆ నేరములను మిలిటరీ సైనికులు చేసినట్లు రుజువుకాలేదు. స్త్రీలను చెరచడం కాకుండా చిన్న నేరాలేవో జరిగియుండవనియు ఎవరో మిలిటరీ దుస్తులువేసుకొని క్రూరవారు రెండురాత్రులు గ్రామంలో చేరి అల్లరిచేసి యుండురనియు జరిగినదాన్ని అతిశయోక్తిగచెప్పి మిలిటరీవారికి సివిల్ ప్రజలకు ద్వేషాలు కలిపింపదలచి యుండరనియు, కోర్టువారు తెలుపుచున్నారు ఇకముందు యిట్టివి జరుగకుండ మిలిటరీ అధికారులు తగు హెచ్చరికచేసిరి. అని ఆసోసియేటెడు ప్రెస్‌వారు తెలుపుచున్నారు.

సరిహద్దు యుద్ధస్థితి

1-వ పేజీ తరువాయి

లపై బాంబులువేసి అధికమునష్టం కలుగజేసినవి. ఇతర ప్రదేశములందుకూడ తీవ్రమగు విమానదాడులు జరుపబడెననియు ఒకచోట రెండు మూడుటాంకులపై బాంబులుపడి 15 వేల అడుగుల ఎత్తునకు మంటలు లేచినవనియు ఈ విమానదాడులలో మిత్రవిమానాలు ఒక్కటి కూడ నష్టము కాలేదనియు ప్రకటింపబడినది. ఈ దాడులలో 4 చిన్న శత్రు నావలు ముంచివేయబడినవి.
చిండ్విను దాటి మణిపూరులోనికి వచ్చుచున్న శత్రువరములపై అమెరికా విమానాలు బాంబులు వేసినవనియు, మూడుటన్నల మోటారులారీలు 21 బ్రెడ్ లోపాకి లారీలు రెండు 15 బండ్లు ధ్వంసమైనవనియు ప్రకటింపబడినది.

మాంగ్డాకు దక్షిణమున మిత్ర పురోగమనం

న్యూఢిల్లీ, మార్చి 28:
మాంగ్డాకు దక్షిణమున పోస్టాప్రదేశమునకు కొంచెంలలో మనసేనలు టాంకులతోడ పురోగమించినవి.
చిన్‌కొండెలలో టిడిం ఇంఫాల్ రోడుకు తూర్పుగా మనసేనలు శత్రువు చేతినుండి ఒక గట్టును పట్టుకొనెను. ఆ స్థలంమీద శత్రువు తిరుగదాడి చేసెను. గాని విధిలేక ఉపసంహరించవలసివచ్చెను. కొంత శత్రు సామగ్రి మిత్రపక్షమైనది. అ. ప్రె.

భారత అసెంబ్లీ

ఫైనాన్సు బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 27:—
నేటిదినం ఆంగ్లేయ సభ్యుల నాయకుడు సర్ హెన్రీ టిచ్చర్డు గారు ప్రథమమున ఫైనాన్సు బిల్లుపై మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:
యుద్ధఫలితంగ ఏర్పడిన విపరీత పరిస్థితులను బట్టి యీ స్వల్ప వ్యయభారం సంపాదింప ఆంగ్లేయసభ్యులు ప్రయత్నించుచున్నారనియు, తమ విషయంలో పన్నుల భారం తగ్గనట్లు ప్రభుత్వమువారికి ఒత్తిడి కలుగజేయుచున్నారనియు, ఈ చర్చ సందర్భమున కొందరు సభ్యులు, ఆరోపణలు గావించిరి. ప్రభుత్వమువారికి ఒత్తిడికలుగజేసి అనుకూల ఫలితాలు పొందుశక్తి మాకులేదు. ఈ ఆరోపణలు కేవలంనిరాధారమైనవి.

ముస్లిం లీగునాయకుని ప్రసంగం

ముస్లిం లీగుపార్టీ డిప్యూటి లీడరు నవాబు జాదా లియాకతు అలిఖాన్‌గారు బిల్లును ఆక్షేపించుటకై లేవగానే కాంగ్రెసు సభ్యులు ముస్లిం లీగు పార్టీ సభ్యులు కరతాళధ్వనులు గావించిరి. నవాబు జాదాగారిట్లు చెప్పిరి:—
రాజప్రతినిధి కార్యవర్గానికి వక్షయిలను నిరాకరిస్తు ఈ సభవారు నిర్ణయంగావించిన సమ్మట ఈ తీర్మానంపై మాట్లాడుట అనవసరమని నేను తలచియుంచిన. కాని ఈమధ్య రాజకీయంగ కొంత గమనింపవలసిన ఉపన్యాసాన్ని డాక్టరు ఖరేగారు గావించారు. ప్రపంచం ఒక నాటకరంగమనియు, ఒక్కొక్క పురుషుడు తన జీవితకాలంలో యెన్నో భిన్నమగు పాత్రలనభినయించునని యు షేక్స్పియరు కవివ్రాసెను. ఈ మహాకవివాక్యాలు సంపూర్ణంగ సత్యమైనవనడానికి డా. ఖరేగారి జీవితం ఒక నిదర్శనం.
డా॥ ఖరేగారి ఉపన్యాసాన్ని హర్షిస్తు ఈ సభలోని ఆంగ్లేయ సభ్యులు ప్రభుత్వ సభ్యులు కరతాళధ్వనులు గావించారు. త్వరలోనే ఖరేగారుమరల ఎట్టి పాత్ర నభినయింప మాకు తెలియదో జాగ్రత్త నుండవలెనని వారికి హెచ్చరిక తెలుపుచున్నాను."
(సభలో డా. ఖరేగారు లేచుటకై అందుకు నవాబు జాదాగారు విచారం తెలుపుచు, తన ఉపన్యాస సమయంలో సభలో వుండవలెనని ప్రత్యేకంగా తాను ఖరేగారిని కోరినట్లు తెలిపిరి.)
నవాబు జాదాగారు తన ఉపన్యాసాన్ని యుగిస్తు పార్టీనియమాలను పాటింపక దేశద్రోహులగు కొంతమంది భారతీయులు రాజప్రతినిధి కార్యవర్గంలో చేరినట్లు అమెరికాగారు చెప్పియుండిరనియు, ఇతర దేశాలలో పార్టీ నియమాల నల్లంఘించువారు శిక్షింపబడుచున్నారనియు ఈ దేశంలో మాత్రం ఇట్టివారు 'దేశభక్తు'లని చెప్పిరి.

పరిష్కార సూచన

1 వ పేజీ తరువాయి

చెయ్యాలి. ఒక్క మాటలో చెప్పాలంటే అధికారపు నిర్ణయ ప్రజలపరం చెయ్యాలి. ఎందుకోసమే మీ రాజ్యాంగంలో పెద్ద మార్పు లేమీ సేవసరంలేదు. అన్ని శాఖలూ భారతీయులకే ఇవ్వాలి. గవర్నరు జనరల్ ప్రజాప్రభుత్వం చెప్పినట్లు నడిచే అధికారిగా వుండాలి. సాయుధసేనలు, సంస్థానాలపట్ల అతనికి ప్రత్యేకాధికారాన్నివ్వవచ్చు.
